గిరిజన న్యాయవాదులకు నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న కిషన్‌రాజ్ చౌహాన్

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: గిరిజన న్యాయవాదులకు నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పించాలని ట్రైబల్ లాయర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కిషన్ రాజ్ చౌహాన్ ప్రభుత్వాన్ని కోరారు. సుందరయ్యవిజ్ఞానకేంద్రంలో ట్రైబల్ లాయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూనియర్ న్యాయవాదులకు రూ. 5 వేల ఉపకార వేతనం ఇవ్వాలన్నారు. మలక్‌పేట శ్రావ్య సూసైడ్ కేసులో ప్రభుత్వం వెంటనే స్పందించి నిజనిర్ధారణ కమిటీ వేయడంతో పాటు దోషులను కఠినంగా శిక్షించాలని బాధితులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సంతోష్, ప్రధాన కార్యదర్శి, మంగీలాల్ రాథోడ్, సహాయ కార్యదర్శి ప్రణీత్‌సింగ్ చౌహాన్, రాము పవార్, కోశాధికారి సభావత్ శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్ పోటీలకు 14 మంది విద్యార్థుల ఎంపిక



సర్టిఫికెట్లు, మెమొంటోలతో విద్యార్థులు, డీఈఓ రోహిణి తదితరులు

ముషీరాబాద్: రాంనగర్ సెయింట్ పాయిస్ హై స్కూల్‌లో విద్యాశాఖ ఆధ్వర్యంలో రెండు రోజులుగా జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన పోటీలు నిర్వహించారు. శనివారం 14 మంది విద్యార్థులు తయారు చేసిన నమునాలను పరిశీలించి రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు. ముఖ్య అతిథిగా జిల్లా విద్యా శాఖ అధికారి రోహిణి హాజరై వారిని అభినందించి సర్టిఫికెట్లు, మెమొంటోలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా స్థాయిలో 150 నమూనాలు ఎంపిక చేయగా 2 రోజుల పాటు ప్రదర్శన నిర్వహించి ప్రముఖ ప్రొఫెసర్లు, శాస్త్రవేత్తలతో కలిసి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశామని తెలిపారు. కార్యక్రమంలో ముషీరాబాద్ విద్యామండలి డిప్యూటీ డీఈవోలు చిరంజీవి, సామ్యుల్‌రాజ్, శ్రీధర్, రామకృష్ణ, ఆదిత్య, విజయలక్ష్మి, సామ్యానాయక్, ఐవోఓఎస్‌లు స్వరూపారాణి, విశ్వనాథ్‌గుప్తా, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ మాజీ అధ్యక్షుడికి పితృవియోగం



భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, నాయకులు



సయ్యద్ అన్వర్ ఉల్లా ఉసేనీ భక్తీయార్(ఫైల్)

ముషీరాబాద్: ప్రముఖ విద్యావేత్త 1964లో ముషీరాబాద్‌లో మొట్టమొదటి పాఠశాల ఏర్పాటు చేసిన సయ్యద్ అన్వర్ ఉల్లా ఉసేనీ భక్తీయార్ (81) శనివారం ఉదయం ముషీరాబాద్‌లోని తన నివాసంలో మృతి చెందారు. ఈయన ముషీరాబాద్ డివిజన్ బీఆర్‌ఎస్ మాజీ అధ్యక్షుడు సయ్యద్ అహ్మద్ భక్తీయార్ తండ్రి . ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ, ముషీరాబాద్ కార్పొరేటర్ సుప్రియానవీన్‌గౌడ్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు ఎడ్ల హరిబాబు యాదవ్, ఎమ్మెన్ శ్రీనివాస్ రావు, ముషీరాబాద్ డివిజన్ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, సీనియర్ నాయకులు శివముదిరాజ్, దీన్‌దయాల్‌రెడ్డి, గాంధీనగర్, కవాడిగూడ డివిజన్ అధ్యక్షులు రాకేశ్‌కుమార్, వల్లాల శ్యామ్‌యాదవ్, బీఆర్‌ఎస్ నాయకులు మోహిన్, జి.రాజు, ఖదీర్, జావిద్‌ఖాన్, బల్లా ప్రశాంత్, ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన అంత్యక్రియలు చిలకలగూడ శ్మశానవాటికలో జరిగాయి.

పెండింగ్ ఎక్స్‌గ్రేషియో వెంటనే చెల్లించాలి



బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌కు వినతి పత్రం అందజేస్తున్న నారాయణ గౌడ్

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియో వెంటనే చెల్లించాలని, మెడికల్ బోర్డును ఎత్తివేయాలని గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణగౌడ్ కోరారు. ఈ మేరకు బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్‌ను శనివారం కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 50 ఏళ్లు దాటిన గీత న్నలకు కొత్త పింఛన్ ఇవ్వాలని జనగామ జిల్లాకు పాపన్న పేరు పెట్టాలన్నారు. అలాగే ట్యాంక్‌బండ్‌పై పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలని, జిల్లాల్లోనూ నీరా కేంద్రాలు, గీతా కార్పొరేషన్‌కు పాలకమండలిని ఏర్పాటు చేయాలని కోరామన్నారు. నాయకుడు బత్తిని మురహరిగౌడ్, మహిళా ఉపాధ్యక్షురాలు మానసాగౌడ్, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి భైరి మహేందర్, దూడల భాగయ్య, అధికార ప్రతినిధి మహేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

హెబ్రోన్ చర్చి వివాదాల ముగింపునకు కమిటీ వేయాలి



పాల్గొన్న వివిధ క్రైస్తవ సంస్థల ప్రతినిధులు

ముషీరాబాద్: నగరంలో ప్రసిద్ధి చెందిన హెబ్రోన్ చర్చి సమస్యలు, తరచూ జరుగుతున్న వివాదాల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక కమిటీని నియమించాలని కోరుతామని సినార్డ్ ఆఫ్ తెలంగాణ ప్రతినిధులు పేర్కొన్నారు. సినార్డ్ ఆఫ్ తెలంగాణ అధ్యక్షతన అన్ని క్రైస్తవ సంస్థల ప్రతినిధులతో హెబ్రోన్ సంస్థల గుర్చి అధ్యాయన సభను ముషీరాబాద్ కళిష్ కనెక్షన్ సెంటర్‌లో శనివారం నిర్వహించారు. సియాన్ ఫెలోషిప్ రెవరెండ్ వై.మోహన్ బాబు ఎస్‌పీజీ చర్చి బిషప్ మోజస్ ఆశీర్వాదం, సీఎస్‌ఐ చర్చి నుంచి రెవరెండ్ డాక్టర్ భాస్కర్, రెవరెండ్ ఎడ్వర్డ్ రోస్, రెవరెండ్ గేరాలతో పాటు పలువురు హాజరయ్యారు. చర్చించిన విషయాలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చొరవ తీసుకోవాలని కోరుతామని తెలిపారు. రెవరెండ్ సంజయ్, డేవిడ్ సుధాకర్, జోనాతన్ ఎడ్వార్డ్, ప్రసాద్ చౌదరి, ఐపీఎస్ అధికారి బాబురావు, బ్రదర్ ఆరెపల్లి రాజేందర్, బ్రదర్ రాయిడిన్ పాల్గొన్నారు.

బీజేపీ బహిరంగ సభకు తరలిన శ్రేణులు



గాంధీనగర్ డివిజన్ నుంచి తరలివెళ్తున్న కార్పొరేటర్ పావనీవినయ్‌కుమార్, నేతలు



అంబర్‌పేట నుంచి..

చిక్కడపల్లి: కాంగ్రెస్ ఏడాదిపాలన వైఫల్యాలను ఎండగడుతూ సరూర్‌నగర్ స్టేడియంలో శనివారం నిర్వహించిన బీజేపీ బహిరంగ సభకు గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు రత్నసాయిచంద్ ఆధ్వర్యంలో కార్పొరేటర్ ఎ.పావనీవినయ్‌కుమార్ శ్రేణులు బస్సులో తరలివెళ్లారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ వినయ్‌కుమార్, నేతలు శ్రీకాంత్, ఉమేశ్, బాలకృష్ణ, భరత్, జ్ఞానేశ్వర్, సిరజ్, ఆనంద్ పాల్గొన్నారు.

కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో..

కాచిగూడ: సరూర్‌నగర్ స్టేడియంలో శనివారం జరిగిన బీజేపీ బహిరంగ సభకు కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్‌యాదవ్ నేతృత్వంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. కార్యక్రమంలో పార్టీ నేతలు రమేష్ యాదవ్, సుభాష్ పటేల్, బి.భీమ్‌రాజ్, ఎస్.అరవింద్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

రాంనగర్ డివిజన్ నుంచి..

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: రాంనగర్ కార్పొరేటర్ కే రవిచారి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. శ్రీను, నర్సింహా రాజు, జ్యోతి, ప్రభావతి, జక్కా శ్రీను ఉన్నారు.

అంబర్‌పేట నుంచి..

అంబర్‌పేట: అంబర్‌పేట డివిజన్ అధ్యక్షుడు నాగభూషణం చారి ఆధ్వర్యంలో వెళ్లారు. భిక్షపతి, మైలారం రాజు, దయాకర్ యాదవ్, శ్రీకాంత్, ఈశ్వర్, ఆయోధ్య రాములు, రాంచందర్, పెంటం రాజు, మనోజ్ యాదవ్ తదితరులు ఉన్నారు.

నల్లకుంట నుంచి..

నల్లకుంట: నల్లకుంట నుంచి బీజేపీ నాయకులు తరలివెళ్లారు. నల్లకుంట కార్పొరేటర్ అమృత, మాజీ కార్పొరేటర్ వనం రమేశ్, సీనియర్ నాయకులు ఎంబీ. కిశోర్ కుమార్, ఎస్. నర్సింగ్ రావు, మహేశ్ కుమార్, కేజే. బాబు, మధు యాదవ్, రత్నానగర్ ఈశ్వర్, నర్సింగ్ రావు, వెంకటేశ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

ఎంబీఏ విద్యార్థులకు మెరుగైన అవకాశాలు

పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ



కార్యక్రమంలో మాట్లాడుతున్న పెద్దపల్లి ఎంపీ వంశీ కృష్ణ

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: ఎంబీఏ విద్యార్థులకు మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకునేందుకు తమ నైపుణ్యాన్ని మరింత పెంపొందించుకోవాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కళాశాలలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ టెక్నాలజీ (ఎంబీఏ) నూతన విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం శనివారం జరిగింది. ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. యువతలో అనుక్షణం నైపుణ్యతను పొంపెందించుకోవాలనే ఆలోచన ఉండాలన్నారు. టాలెంట్ ఎవరి సొత్తు కాదని, నైపుణ్యం ఉన్నవారికి అన్ని అవకాశాలు లభిస్తాయన్నారు. ఓయూ ఎంబీఏ విభాగం అధిపతి ప్రొఫెసర్ డాక్టర్ జహంగీర్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి తన బ్రాండ్‌ను తానే నిర్వహించుకోవాలన్నారు. ఎల్లప్పుడూ తన నైపుణ్యాన్ని పెంపొందించుకుంటేనే వారికి మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ విష్ణుప్రియా, ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పలయ్య మీసాల తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీని కలిసిన ఎమ్మెల్యే



మాజీ ఎంపీ సంతోష్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

చిక్కడపల్లి: గ్రీన్ చాలెంజ్ సృష్టికర్త, మాజీ ఎంపీ, బీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోగినిపల్లి సంతోష్‌కుమార్‌ను ఎమ్మెల్యే ముఠాగోపాల్ శనివారం కలిశారు. ఈ సందర్భంగా పూలమొక్క అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట ముషీరాబాద్ మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, రాంనగర్ డివిజన్ అధ్యక్షుడు శంకర్ ముదిరాజ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర కమిషనర్‌గా దివ్యాంగులనే నియమించాలి

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: దివ్యాంగుల రాష్ట్ర కమిషన్‌కు దివ్యాంగులనే కమిషనర్‌గా నియమించాలని డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ ద డెఫ్ జాతీయ అధ్యక్షుడు వల్లభనేని ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి వీ భారతి, రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్ గౌడ్ కోరారు. బాగ్‌లింగంపల్లిలోని రాష్ట్ర కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో 20 లక్షలకు పైగా దివ్యాంగులు ఉన్నారని సకలాంగులుగా సమాన స్థాయిలో వారిని తీసుకువచ్చేందుకు 216 చట్టాన్ని అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రాష్ట్ర కమిషన్‌కు డైరెక్టర్ గా, అలాగే 33 జిల్లాల్లో సంక్షేమ శాఖ అధికారులుగా దివ్యాంగులనే నియమించాలని డిమాండ్ చేశారు.

టీజీపీఈటీఏ రంగారెడ్డి జిల్లా నూతన కమిటీ ఎన్నిక

ముషీరాబాద్: తెలంగాణ వ్యాయామ విద్యా ఉపాధ్యాయ సంఘం (టీజీపీఈటీఏ) రంగారెడ్డి జిల్లా నూతన కమిటీని శనివారం ముషీరాబాద్‌లో ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా ఎం.గోవర్ధన్‌రెడ్డి, డాక్టర్ ఏ.సిద్ధార్థ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్ ,ప్రధాన కార్యదర్శి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ వీరి పదవీ కాలం రెండేళ్లు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి నాగరాజుగౌడ్, నగర అధ్యక్షుడు పులి కిశోర్, నాయకులు ఇమ్రాన్, కన్వీనర్ గాయత్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

చెట్ల కొమ్మల తొలగింపు



అంబర్‌పేట: రెడ్ బిల్డింగ్ చౌరస్తా నుంచి శివం రోడ్ వైపు ఉన్న విద్యుత్ తీగలపై వాలిన చెట్ల కొమ్మలను హార్టికల్చర్ సిబ్బంది శనివారం తొలగించారు. ఈ సందర్భంగా బాగ్ అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ బీ పద్మా వెంకటరెడ్డి పనులను పరిశీలించి మాట్లాడారు. ఇవేగాకుండా కొన్ని ప్రాంతాల్లో వీధి లైట్లకు సైతం చెట్ల కొమ్మలు అడ్డుగా ఉన్నాయని వాటిపై కూడా దృష్టి సారించాలని ఆమె అధికారులను కోరారు. స్థానిక బీఆర్ఎస్ నేతలు ఉన్నారు.

కేశవ్ కాన్సెప్ట్ స్కూల్ వార్షికోత్సవం



నృత్యం చేస్తున్న చిన్నారులు

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: సుందరయ్య విజ్ఞానకేంద్రంలో కేశవ్ కాన్సెప్ట్ స్కూల్ వార్షికోత్సవం శనివారం సాయంత్రం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పీ రమేశ్, కార్పొరేటర్ శ్యామలహేమ, విద్యా వేత్త శ్రీకాంత్, అధ్యాపకులు అనిత, ఎం. ప్రసన్నరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్స్, ప్రతిభా పురస్కారాల అందజేత



మున్నూరుకాపు ట్రస్ట్ భవన్‌లో స్కాలర్‌షిప్స్ అందజేస్తున్న ఎంపీ డాక్టర్ కే లక్ష్మణ్

కాచిగూడ: మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం ట్రస్ట్‌బోర్డు ఆధ్వర్యంలో కాచిగూడలోని మున్నూరుకాపు ట్రస్ట్ భవన్, మ్యాడం అంజయ్య హాల్‌లో తండ్రిలేని పిల్లలు స్కాలర్‌షిప్స్, డిగ్రీ విద్యార్థులకు బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ ప్రతిభా పురస్కారాలను ప్రదానం చేశారు. కాంగ్రెస్ సీనియర్ నేత వీ హనుమంతరావు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ట్రస్ట్ బోర్డు చైర్మన్ ప్రొఫెసర్ మ్యాడం వెంకట్‌రావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో బీ మహేందర్ రావు, పన్నాల విష్ణువర్ధన్, పిల్లి శ్రీనివాస్ రావు, ఆకుల నగేశ్, యెలగందుల దేవేందర్, అమరం చంద్రశేఖర్, దడువై రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులకు తాత్కాలిక ఉపశమనం



రాకపోకలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పద్మా వెంకట్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నేతలు

అంబర్‌పేట: అంబర్‌పేటలో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న వాహనదారులకు తాత్కాలిక ఉపశమనం కలిగింది. శ్రీ రమణ చౌరస్తా నుంచి చే నంబర్ చౌరస్తా దారిలో నిర్మిస్తున్న ఫ్లైఓవర్ కోసం ఏడాదిగా రాకపోకలు నిలిపేయడంతో స్థానికులతో పాటు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీంతో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్ పద్మా వెంకట్‌రెడ్డి ఫ్లైఓవర్ పనులు వేగవంతం చేయాలని ఎప్పటికప్పుడు ఒత్తిడి తీసుకువచ్చారు. శనివారం పనులు పూర్తయ్యాయని రాకపోకలకు అనుమతించాలని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ లెనిన్ బాబును కోరారు. దీంతో శ్రీరమణ చౌరస్తా నుంచి చే నంబర్ చౌరస్తా వైపు అనుమతించారు.

ఏడాది పాలనలో ఎంతో అభివృద్ధి



బర్కత్‌పుర ఆర్టీసీ డిపోలో స్వీట్లు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నేతలు



కేక్ కట్ చేస్తున్న గుర్రం చంద్రకళ, శంకర్, డివిజన్ అధ్యక్షుడు

కాచిగూడ: ఏడాది పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని ఖైరతాబాద్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తొలుపునూరి కృష్ణాగౌడ్ అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాలోల భాగంగా సీనియర్ నేత కేపీ మురళీకృష్ణ ఆధ్వర్యంలో బర్కత్‌పుర ఆర్టీసీ డిపోలో అధికారులు, కార్మికులతో కలిసి శనివారం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తూ మెరుగైన ప్రజాపాలన అందిస్తున్న ఘనత సీఎం రేవంత్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో బర్కత్‌పుర ఆర్టీసీ డిపో మేనేజర్ ఆర్.మంజుల, అసిస్టెంట్ మేనేజర్ మిథున, ఏఈ (ఎం) జ్యోతి, ఎస్‌టీఐ జయలక్ష్మి, కాంగ్రెస్ నేతలు బీ ధన్‌రాజ్, బత్తుల వెంకటేశ్, సీహెచ్ మురళి, కడారి కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

ఆంధ్రాకేఫ్ చౌరస్తాలో..

చిక్కడపల్లి: డివిజన్‌లోని ఆంధ్రాకేఫ్ చౌరస్తాలో ప్రజా పాలన దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు గుర్రం చంద్రకళ కేక్ కట్ చేశారు. మాజీ కార్పొరేటర్ వాజీద్ హుస్సేన్, నేతలు గుర్రం శంకర్, డివిజన్ అధ్యక్షుడు అభిషేక్ కెన్నడీ, శీలం సత్యనారాయణ, నర్సింగరావు, శ్రీనివాస్‌రెడ్డి, జయేందర్‌బాబు, నరేందర్‌యాదవ్, జగదీష్, యాదగిరిగౌడ్, బాబ్జీ, హఫీజ్, జాన్, మధుమతి, జయ, భాను, కవిత, మారిశెట్టి నర్సింగ్, అమరం వినోద్, మల్లేశ్, అప్పు తదితరులు పాల్గొన్నారు.

జయంతి ఉత్సవాలు షురూ



నల్లకుంట: శంకరమఠంలో శనివారం సాయంత్రం శ్రీమదజ్జాడ నారాయణదాస 160వ, నేతి లక్ష్మీనారాయణ భాగవతుల 126వ జయంతి హరికథా మహోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. ప్రోగ్రాం కన్వీనర్ యనమండ్ర వెంకట కృష్ణయ్య జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రముఖ హరికథకురాలు వై. శిఖామణి భాగవతారిణి భక్త ప్రహ్లాద హరికథా గానం ఆకట్టుకున్నది. దీనికి వయోలిన్‌పై దక్షిణామూర్తి, బీ శ్రీపతి రావు, మృదంగంపై సుధాకర్, తబలాపై నటరాజ్ వాద్య సహకారమందించారు.

నేడు భక్త మార్కండేయ హరికథా గానం..

ఆదివారం సాయంత్రం జీ మునిలక్ష్మి భాగవతారిణిచే భక్త మార్కండేయ హరికథా గానం ఉంటుందని ప్రోగ్రాం కన్వీనర్ తెలిపారు.

వ్యవసాయ శాఖలో ప్రమోషన్స్ కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వైద్యనాథ్

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: వ్యవసాయ శాఖలోని అధికారులు, ఉద్యోగులకు వెంటనే ప్రమోషన్స్ కల్పించి బదిలీలు చేపట్టాలని వ్యవసాయ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వైద్యనాథ్ కోరారు. సుందరయ్యవిజ్ఞానకేంద్రంలో సంఘం సర్వసభ్య సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని కేడర్లలో సీనియార్టీ ప్రకారం జాబితా తయారు చేయాలని, ప్రతి వ్యవసాయ శాఖ అధికారికి వాహనంతో పాటు ప్రత్యేక కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం చైర్మన్ బీ కృపాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృపాకర్‌రెడ్డి, కోశాధికారి రవీందర్, ఉపాధ్యక్షుడు శశిధర్‌రెడ్డి, వీణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్రాయిమ్‌పై దాడి

చిక్కడపల్లి: గోల్కొండ చౌరస్తాలోని ప్రతిష్టాత్మక హెబ్రోన్ చర్చి కార్యాలయంలో దైవ సేవకులు ఎఫ్రాయిమ్‌పై రాగి వీరాచారి అనుచరులు దాడి చేయగా ఆయన చేతికి గాయమైంది. దీంతో ఆయన చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. శనివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో హెబ్రోన్ చర్చి కార్యాలయంలోకి రాగి వీరాచారి అనుచరులు జీ జాన్ సుందరావు, స్టీవెన్ చిన్నప్ప, ఈమ్యాత్యు, రవి తిమోతీతో పాటు సుమారు 25 మంది ప్రవేశించి దౌర్జన్యానికి దిగారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

నేడు అయ్యప్ప స్వామి మహా పడిపూజ

కాచిగూడ: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి జీ కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 8న నారాయణగూడ కేవశ్ మెమోరియల్ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో అయ్యప్ప మహా పడిపూజను నిర్వహించనున్నట్లు హైదరాబాద్ సెంట్రల్ బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతంరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే పూజకు మంత్రులు, ప్రజాప్రతినిధులు, పలు పార్టీల నేతలు, అయ్యప్ప దీక్షాపరులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

ఫీవర్ ఆసుపత్రిలో రక్తదానం శిబిరం..

నల్లకుంట: ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా నల్లకుంట ఫీవర్ ఆసుపత్రిలో ఆదివారం ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు ఆసుపత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్. రాజేంద్ర ప్రసాద్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉస్మానియా ఆసుపత్రి సహకారంతో నిర్వహిస్తున్న కార్యక్రమం ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఆసుపత్రి సిబ్బందితో పాటు యువత స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయాలని ఆయన కోరారు.

గిరిజనులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి



కాచిగూడ: లగచర్లలో గిరిజనులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని కోరుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నరసింహ నాయక్ ఆధ్వర్యంలో ప్రతినిధులు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ని ఢిల్లీలో శనివారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఫార్మా కంపెనీ ఏర్పాటు భూసేకరణ విషయంలో జరిగిన గొడవలో అమాయక గిరిజనులపై కేసులు పెట్టి అర్ధరాత్రి అరెస్ట్ చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అలాగే అమాయక గిరిజనులను వెంటనే విడుదల చేసేలా చూడాలని వారు కోరారు.

నియామక పత్రం అందజేత

కాచిగూడ: రాష్ట్ర సమాచార హక్కు చట్టం సాధన కమిటీ మహిళా సంయుక్త కార్యదర్శిగా ఎర్రబెల్లి ప్రగతి నియామకమయ్యారు. ఈ మేరకు జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ చంటి ముదిరాజ్ శనివారం నియామకం పత్రం అందజేశారు. అనంతరం ప్రగతి మాట్లాడుతూ ఆర్టీఏ కమిషనర్లు లేక వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని సమాచార హక్కు చట్టం కమిషనర్లను ప్రభుత్వం వెంటనే నియమించాలన్నారు. పరిపాలన సక్రమంగా జరగాలంటే అన్ని ప్రభుత్వ విభాగాల్లో బాధ్యులు ఉండాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర ప్రవంతి, మల్లం వెంకటేశం, గుండెల రాయుడు, జీ ప్రియారెడ్డి, బత్తుల మహేశ్ గౌడ్, అంతటి అజయ్, ఎర్రబెల్లి రాజేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప దీక్షాపరులకు సౌకర్యాలు కల్పించాలి

అంబర్‌పేట: బాగ్ అంబర్‌పేటలోని కృష్ణ మందిర్ ట్రస్ట్ బోర్డు వ్యవహరిస్తున్న తీరుపై అయ్యప్ప దీక్షాపరుల శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యేటా ఇక్కడ వందలాది మంది దీక్షా స్వీకరిస్తారన్నారు. ఆలయ ప్రాంగణంలో వసతులు కల్పించకపోగా, పడి పూజ నిర్వహించేందుకు రూ.6.500 లు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడి ఆలయ ట్రస్ట్ బోర్డు వ్యవహార శైలిపై దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. అయ్యప్ప స్వాములు సతీశ్ ముదిరాజ్, గిరిరాజ్, తిరుపతి గుప్తా, లక్ష్మణ్ గౌడ్, శేఖర్‌రెడ్డి, రమేశ్, శివకుమార్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

లోగో ఆవిష్కరణ



లోగో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ కోదండరాం

అంబర్‌పేట: తెలంగాణ రాష్ట్ర ప్రింట్ మీడియా డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన తెలంగాణ పేపర్ బాయ్ యూట్యూబ్ చానెల్ లోగో పోస్టర్‌ను శివంరోడ్‌లో శనివారం ఎమ్మెల్సీ కోదండరాం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికలకు, పాఠకులకు వారధులుగా పత్రిక హ్యాకర్స్ ఉంటారన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు వనమాల సత్యం, ప్రధాన కార్యదర్శి కే రాంప్రసాద్‌రావు, కోశాధికారి ఉప్పు రాజేందర్, కార్యవర్గ సభ్యులు యామిని మధుసూదన్, గన్నవరపు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

యువకుడి అదృశ్యం



కురమ్ సందీప్

నల్లకుంట: యువకుడు అదృశ్యమైన ఘటన నల్లకుంట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. అడ్మిన్ ఎస్సై జే శ్రీనివాస్ రావు తెలిపిన వివరాల ప్రకారం.. ఫార్మసిస్టు తెల్లం సునిత కుటుంబ సభ్యులతో కలిసి శంకరమఠం పద్మాకాలనీలో నివాసముంటున్నారు. ఓ ఐఏఎస్ అకాడమీలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న ఆమె పెద్ద కుమారుడు కురమ్ సందీప్ (28) ఇటీవల (సైబర్ దాడిలో) పెద్ద మొత్తంలో డబ్బులు నష్టపోయాడు. విషయం తెలుసుకున్న తల్లి కుమారుడికి ఫోన్ చేసి మందలించింది. దీంతో మనస్తాపం చెందిన అతను శుక్రవారం ఉదయం ఇంటి నుంచి వెళ్లిపోయాడు. తన స్కూటీ ఎల్లమ్మ ఆలయం వద్ద పార్క్ చేశానని, డబ్బులతో తిరిగి వస్తానని చెప్పి ఉదయం 8.30 గంటల సమయంలో కుటుంబ సభ్యులకు మెస్సేజ్ పెట్టి ఫోన్ స్విచ్ఛాఫ్ చేశాడు. వెంటనే తల్లి కుమారుడి కోసం అన్ని చోట్ల విచారించారు. అయినా ఆచూకీ లభించలేదు. ఆందోళన చెందిన ఆమె శుక్రవారం సాయంత్రం నల్లకుంట పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైల్లో బంగారు ఆభరణాల చోరీ

కాచిగూడ: రైల్లో ప్రయాణికుడి అయిదున్నర తులాల బంగారు ఆభరణాలను దొంగలు తస్కరించిన ఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే ఇన్‌స్పెక్టర్ ఆర్.ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. బేగంబజార్‌కు చెందిన భూపేందర్ ఓస్వాల్ ఈనెల 4న బెంగళూర్‌లో మైసూర్ ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కాడు. కాచిగూడకు వచ్చిన తర్వాత ఇంటికి వెళ్లాడు. అనంతరం సూట్‌కేసు తెరిచి చూడగా ఐదున్నర తులాల బంగారు ఆభరణాలు, రిస్ట్‌వాచ్ కనిపించలేదు. దీంతో శనివారం కాచిగూడ రైల్వేపోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. జీరో ఎఫ్‌ఐఆర్ నమోదు చేసి తదుపరి విచారణ కోసం కేసును బేగంబజార్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశారు.